ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారం, మార్చి 18, 2013

13 వ శా. స. XII సమావేశం, వాల్యూం -- I నంబరు -- 4

శక సంవత్సరం – 1934, ఫాల్గుణం –27

**MONDAY, THE 18th MARCH, 2013**

**13 L.A. XII SESSION, VOL— I No. - 4**

**27 - Phalgun, 1934 - S.E.**

#


శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం<br>శ్రీమతి టి. సత్యవేద కుమారి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(12వ సమావేశం : నాల్గవ రోజు)**

**సోమవారం, మార్చి 18, 2013**

**సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

----------

# విషయ సూచిక

**1. సభా కార్యక్రమం**
**వాయిదా తీర్మానాల**ను **అనుమతించుట గురించి**

2. **సభా కార్యక్రమం**

3. ప్రభుత్వ తీర్మానము
టి.ఆర్.ఎస్.సభ్యులను సభ నుంచి ఒక రోజు సస్పెండ్ చేయుట గురించి

4. 2013-2014ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ
(అనుబంధం-1 (తెలుగు, ఇంగ్లీషు)

5. 2013-2014 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక సమర్పణ
(అనుబంధం-2(తెలుగు, ఇంగ్లీషు)

6. వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికపై వివరణలు

-----

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## సోమవారం, మార్చి 18, 2013

***

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

MR. SPEAKER: Let me first read out the notices given for various Adjournment Motions. All in all four notices have been received. They are:

1) An Adjournment Motion given notice of by Smt. D. Anasuya Garu and others, regarding "Abnormal increase in the prices of essential commodities".

2) An Adjournment Motion given notice of by Sri Etala Rajender Garu and others and Sri E. Laximnarayana Garu regarding "The need to adopt a resolution by this House for the formation of separate Telanagana State."

3) An Adjournment Motion given notice of by Sri B. Srinivasa Reddy Garu, regarding "The need to discuss the problems of cloth merchants due to levy of VAT imposed on them."

4) An Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others, regarding "The need to discuss problems of pollution due to the open cast mining in Mandamarri and Kasipet Mandals."

**All the above notices have been disallowed.**

(కొంత మంది టి.ఆర్.ఎస్. సభ్యులు పోడియం వద్దకు వెళ్లి ' జై తెలంగాణా, జై జై తెలంగాణా, తెలంగాణా, రాష్ట్ర ఏర్పాటు విషయమై సభలో తీర్మానం చేయాలంటూ పలు మార్లు నినాదాలు చేశారు)

(అంతరాయం)..

(కొంత మంది తెలుగు దేశం శాసనసభ్యులు వెల్‌లో నిలబడి ''ఆకాశానికి ఎగిసిన నిత్యావసర వస్తువుల ధరలు, నిత్యావసర సరకుల ధరలకు రెక్కలు-ప్రజల బ్రతుకు ముక్కలు'' వంటి ప్లకార్డులను ప్రదర్శించారు)

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు):(మైక్ లేకుండా) అమ్మకం పన్నును తగ్గించండి. వస్త్రాలపై విధించిన వ్యాట్‌ని ఎత్తివేయండి. ఇది ప్రజా కంటక ప్రభుత్వం.

మిస్టర్ స్పీకర్ : సభా సమయాన్ని వినియోగించుకొని చర్చల్లో పాల్గొనండి. చర్చల్లో పాల్గొని మీరు ప్రభుత్వానికి సూచనలు ఇవ్వండి.

(అంతరాయం)

(ఆకాశానికి ఎగసిన నిత్యావసర సరుకుల ధరలు, నిత్యావసర సరుకుల ధరలకు రెక్కలు-ప్రజల బ్రతుకు ముక్కలు వంటి ప్లకార్డులను తెలుగుదేశం పార్టీ వారు ప్రదర్శించారు)

(అంతరాయం)

MR.SPEAKER: Please go back to your respective seats. దయచేసి సహకరించండి. మీరు చర్చలో పాల్గొని అన్ని అంశాలపై ప్రస్తావించవచ్చు. I request the Floor Leaders to kindly call back their Members.

(కొంత మంది టి.ఆర్.ఎస్. సభ్యులు పోడియం వద్దకు వెళ్లి ' జై తెలంగాణా, జై జై తెలంగాణా, తెలంగాణా మంత్రులారా స్పందించండి అంటూ నినాదాలు చేశారు.)

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, ఈ రోజు బడ్జెట్ సమావేశాల నాల్గవ రోజు. ఇక్కడ చాలా మంది సీనియర్ శాసనసభ్యులు ఉన్నారు. వారందరికీ నేను రాష్ట్ర ప్రభుత్వం తరఫున, శాసనసభ వ్యవహారాల మంత్రిగా అప్పీల్ చేస్తున్నాను. మనకు సంబంధించి ప్రశ్నోత్తరాల సమయం చాలా విలువైంది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన మంత్రులు రోజుకు పది ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని, సభ్యులు వేసే సప్లిమెంటరీలకు కూడా సమాధానం చెప్పాలని మేము ప్రిపేరై వస్తే, కొంత మంది సభ్యులు ప్లకార్డ్స్‌ని ప్రదర్శిస్తూ పలు అంశాలను తమరి దృష్టికి తెస్తున్నారు. అన్ని అంశాలపై చర్చించేందుకు మీరు సంకల్పం చేసి ప్రయత్నిస్తున్నా ప్రతిపక్షాలకు సంబంధించిన సభ్యులు సరిగా సహకరించడం లేదు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. నేను వారిని అడిగేది ఏమంటే, వారు ప్రజా సమస్యలపై ప్రశ్నలు వేస్తూ, సభకు వచ్చి సభలో ప్రశ్నోత్తరాల సమయాన్ని అడ్డుకొంటున్నారు. ఈ రోజు ప్రజలకు జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది. సభను సజావుగా నడిపించేందుకు వారు ఛైర్‌కి సహకరించాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను. ప్రజా సమస్యలపై చర్చించాలన్న ఆలోచన వారికి ఏ మాత్రం ఉన్నా, సభకు సంబంధించి కేటాయించుకొన్న సమయంలో సహకరించాల్సిందిగా కోరుతున్నాను. పార్లమెంటరీ సాంప్రదాయాల్లో ప్రశ్నోత్తరాల సమయమన్నది చాలా ముఖ్యమైంది. తొలుత క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకొన్న తరువాత, వారు ఏవైతే అంశాలను లేవనెత్తుతున్నారో వాటిపైన, అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌పైన మీరు అనుమతి ఇస్తే మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం.

ప్రతిపక్షాలు లేవనెత్తే ఏ ప్రజా సమస్య పైన అయినా సరే సభలో చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. కానీ ఈరోజున వారికి ప్రజా సమస్యల పైన సభలో చర్చించాలనేటటువంటి చిత్తశుద్ధి లేదు. కేవలం సభను అనవసర విషయాలపైన అడ్డుకుంటే పత్రికల ద్వారా, మీడియా ద్వారా మేం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేసే ఆలోచన తప్ప ప్రజా సమస్యలను సభలో చర్చించి సమస్యలను పరిష్కరిద్దామనే ఆలోచన ఏ కోశాన లేదు. దయచేసి ప్రధాన ప్రతిపక్షపార్టీ గౌరవ సభ్యులను కూడా సభ ద్వారా కోరుతున్నాను. సభ సజావుగా నడిచే విధంగా చైర్‌కు సహకరించి సభలో క్వశ్చన్ అవర్ నడిచే విధంగా సహకరించమని, అదే విధంగా మిగతా పార్టీ ఫ్లోర్ లీడర్లకు కూడా ప్రభుత్వం తరఫున అప్పీల్ చేస్తున్నాను. ప్రజలకు సంబంధించిన ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో గౌరవ ప్రతిపక్షపార్టీల సభ్యులు ఇచ్చే ప్రతి ప్రశ్నకు సంబంధించి సరైన జవాబు ప్రభుత్వం తరఫున సభకు ఇవ్వాలనే విధంగా సమాయత్తంగా మేమంతా ఉన్నాం.

అధ్యక్షా, ఈరోజు సభలో ప్రశ్న వేసిన సభ్యులు చాల ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రజలకు సంబంధించిన ప్రశ్న సభ ముందుకు చర్చకు వస్తుందని, నాలుగైదు రోజులు ఆ ప్రశ్నకు సంబంధించి కూలంకషంగా ఆలోచించి, ప్రశ్నను ఏ విధంగా సంధించాలని, ప్రశ్నకు సంబంధించిన జవాబును ప్రభుత్వం నుండి ఏ విధంగా రాబట్టాలనే అభిప్రాయంతో ఎంతో ఆశతో సభకు హాజరైతే, అందుకు భిన్నంగా సభను అడ్డుకునే ప్రయత్నాన్ని ప్రతిపక్షపార్టీలు చేస్తున్నాయి. ఇప్పటికైనా సరే, క్వశ్చన్ అవర్ సజావుగా జరిగేటట్టుగా ప్రతిపక్షపార్టీ సభ్యులు చైర్‌కు సహకరించాలని మరొకసారి ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా ప్లకార్డ్స్ చేతబూనిన గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులను మరొకసారి కోరుతున్నదేమిటంటే, సభ సజావుగా జరిగేందుకు దోహదపడవల్సిందిగా కోరుతున్నాను. సభ సజావుగా జరిగేందుకు దోహదపడతామని బయట చెబుతున్నప్పటికీ సభకు వచ్చిన తరువాత ఆ యా సభ్యుల వ్యవహార శైలి మారిపోవడమనేది చాలా దురదృష్టకరం. బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై ఈరోజుకు నాలుగు రోజులైంది. అంతేగాకుండా ఈరోజు సభలో చాలా ముఖ్యమైన కార్యక్రమం జరుగబోతోంది. రాష్ట్ర ప్రజలనుద్దేశించి రాబోయే సంవత్సరపు దశ, దిశను నిర్ధేశించే Annual Financial Statement అయినటువంటి ఈ రాష్ట్ర బడ్జెట్‌ను ఈరోజున సభలో ప్రవేశపెట్టే కార్యక్రమం ఉంది. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని పెద్దలు, రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు బడ్జెట్‌ను సభలో ప్రవేశపెడుతున్నారు. అందుకు కూడా అన్ని పార్టీల గౌరవ సభ్యులు సభ సజావుగా జరిగేందుకు సహకరించవల్సిందిగా మరొకసారి మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

(అంతరాయం)

MR.SPAEKER: I will allow on Rule 344 on that. I will allow that subject under short discussion. Please cooperate. You kindly come in the right form. I will certainly give you an opportunity. మీకు అవకాశం ఇస్తానండి. దయచేసి సహకరించండి అశోక్ గజపతి రాజు గారు. You are a senior Member. You know the procedure.

I can only appeal to all the Floor Leaders from the Chair. Please cooperate in running the House. దయచేసి సహకరించండి. Rajender garu, please call back your Members. Please cooperate. Please go back to your seats.

(అంతరాయం)

దయచేసి మీరు చైర్‌కు సహకరించండి. మీకు సమయం ఇస్తాను. సభా సమయాన్ని పెంచుకోవాలనుకుంటే, మీరు ఆ అంశంపై చర్చించండి. ఈ విధంగా సభ జరగకుండా అడ్డుపడితే ఎట్లండి? You must cooperate.

(అంతరాయం)

Let the House come to order. What can we do? Let the House come to an order. I am making my efforts for that. Please call back your Members. You must cooperate. చర్చలో మీరు పాల్గొనండి.

(అంతరాయం కొనసాగింపు)

Now, the House is adjourned up to 10-00 AM.

**(THE HOUSE THEN ADJOURNED AT 9.16 AM TO MEET AGAIN AT 10.00 A.M.).**

ఉ.10.00

(విరామానంతరం సభ ఉదయం గం .10.05లకు ప్రారంభమైంది.)
(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

(సభ ప్రారంభం అవగానే టిఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చి విద్యార్థులు,యువకులు బలిదానాలు చేస్తున్నారు, తెలంగాణా అంశం క్లిష్టమైనది కాదు – కాంగ్రెస్ పార్టీనే అతి సంక్లిష్టమైనది, మంత్రి పదవులు కావాలా? మాతృభూమి కావాలా?, తెలంగాణా అమరుల ఆశయాలను కొనసాగిద్దాము, విద్యార్థులు, యువకులు బలిదానాలు చేస్తున్నారు ప్రభుత్వమా నీకు చలనం లేదా? అనే ప్లకార్డులు సభలో ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ టి. హరీష్‌రావు: (మైకు లేకుండా) ఈ రోజు మేము డిస్టర్బ్ చేయము. ...........

మిస్టర్ స్పీకర్: సభా కార్యక్రమాలలో పాల్గొనమని కోరుతున్నాను. చర్చలో మీ అంశంపై మీరు ఎంతసేపైనా సమయం తీసుకొని చర్చించవచ్చు. దయచేసి సహకరించండి.

(INTERRUPTIONS)

This is the obligation by the Government. You know that. All the Members should co-operate.

శ్రీ టి. హరీష్‌రావు: ఈ సెషన్‌లో తీసుకుంటామని అస్యూరెన్స్ ఇవ్వండి.

(INTERRUPTIONS)

MR. SPEAKER: I am not disputing that. The Hon'ble Members must co-operate with the Chair.

(INTERRUPTIONS)

చర్చలో మీరు పాల్గొనండి. ఎంత సమయం అయినా మాట్లాడండి.

( ఈ దశలో అప్పటికే పోడియం వద్దనున్న టిఆర్ఎస్ సభ్యులు జై తెలంగాణా, జై తెలంగాణా అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

ఉ.10.10

శ్రీ ధర్మాన ప్రసాద రావు (రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి): అధ్యక్షా, ఈరోజు బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని మనం బిఏసిలో నిర్ణయించుకున్నాము. ఉ. 10.26 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టడానికి మీరు అనుమతిస్తే అందుకు ఫైనాన్స్ మినిస్టర్ గారు సిద్ధంగా ఉన్నారు. బడ్జెట్ అనేది సంవత్సర కాలానికి ఈ రాష్ట్ర ప్రజల తాలూకా ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రవేశపెడుతున్నాం కనుక దీని ప్రాముఖ్యతను అర్థం చేసుకొని,

ఈ సభలో ఉన్న సభ్యులందరినీ బడ్జెట్ ప్రవేశపెట్టడానికి సహకరించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులను నేను పదే పదే కోరుతున్నాను. బడ్జెట్ అనేది సంవత్సరానికి ఒకసారి ప్రవేశపెడతాము. ఇది ప్రజల అవసరాలకు, అనేక వర్గాల వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి తయారుచేసుకున్న బడ్జెట్ కనుక దానిని గౌరవించి, సభ సజావుగా జరగడానికి సహకరించాలని మరొక్కసారి వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER: All the questions are postponed. I request the Members to please go back to their seats.

( పోడియం వద్దనున్న టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు "కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకోవాలి" అంటూ నినాదాలు చేశారు)

దయచేసి సహకరించండి. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు "జై తెలంగాణా", "జై జై తెలంగాణా" అంటూ నినాదాలు చేశారు)

మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి

("శాసనసభలో తెలంగాణా రాష్ట్రం పై తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి" అంటూ టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)

నేను మరొకసారి మీ అందరికీ మనవి చేస్తున్నాను. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

("తెలంగాణా మంత్రులారా స్పందించండి" అంటూ టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు సభకు అంతరాయం కలిగించారు)

## ప్రభుత్వ తీర్మానము

### టి.ఆర్.ఎస్.సభ్యులను సభ నుంచి ఒక రోజు సస్పెండ్ చేయుట గురించి

శ్రీ ధర్మాన ప్రసాద రావు : స్పీకర్ సార్, ఈ సభలో ఉన్న సభ్యులను, ముఖ్యంగా పోడియం వద్ద ఉండి ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేస్తున్నటువంటి టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులను సభ సజావుగా జరిగేలా సహకరించమని పదే పదే కోరుతున్నాను. అయినా వారు ఈ సభను అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు కనుక సభ సజావుగా జరగడానికి నేను ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR ROADS & BUILDINGS): Speaker sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for today:

Sri M. Bikshapathi
Sri K. Eswar
Sri Gampa Goavardhan
Sri T. Harish Rao
Sri Jupalli Krishna Rao
Sri N. Odelu
Dr. T. Rajaiah
Sri Jogu Ramanna
Sri Chenamaneni Ramesh
Sri E. Ravinder Reddy
Sri Pocharam Srinivas Reddy
Sri K. Tarakarama Rao
Sri D. Vinaya Bhaskar
Sri E. Rajender
Sri Somarapu Satyanarayana

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for the day:

Sri M. Bikshapathi
Sri K. Eswar
Sri Gampa Goavardhan
Sri T. Harish Rao
Sri Jupalli Krishna Rao
Sri N. Odelu
Dr. T. Rajaiah
Sri Jogu Ramanna
Sri Chenamaneni Ramesh
Sri E. Ravinder Reddy
Sri Pocharam Srinivas Reddy
Sri K. Tarakarama Rao
Sri D. Vinaya Bhaskar
Sri E. Rajender
Sri Somarapu Satyanarayana

(PAUSE)

The motion was carried and the Members were suspended from the service of the House for one day.

MR. SPEAKER: I request the Members suspended to leave the House.

(The Members suspended left the House)

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, అధ్యక్షా ..............

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు "న్యాయం అడిగితే సస్పెండ్ చేస్తారా?" "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, పోలీసు రాజ్యం, సీమాంధ్ర రాజ్యం", " ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, ఈఈఈ ••• రాజ్యం అంటూ నినాదాలు చేశారు)

ఉ.10.20

(భారతీయ జనతా పార్టీ సభ్యులు జై తెలంగాణ, జై జై తెలంగాణ అని నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Yes G. Mallesh garu what is your protest?

శ్రీ జి.మల్లేశ్ (బెల్లంపల్లి): అధ్యక్షా, తెలంగాణ అంశం మన శాసనసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కబళించే సమస్యగా తయారైనది. తెలంగాణ కోసం పెద్దఎత్తున ఉద్యమాలు జరుగుతున్న విషయం తమరికి తెలుసు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పటినుంచి ప్రస్తుత ప్రధాన మంత్రి వరకు, రాష్ట్రపతి గారు కూడా అనేక సందర్భాలలో ప్రస్తావించారు. తెలంగాణ ఇస్తామని కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన విషయం కూడా అందరికీ తెలిసిందే. తెలంగాణ తెచ్చేది మేమే, ఇచ్చేది మేమే అని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వాన్ని శాసనసభలో తీర్మానం పెట్టమంటే తీర్మానం పెట్టకుండా వెనక్కిపోవడం సముచితం కాదు. ఇవాళ సభలో తెలంగాణపై తీర్మానం పెట్టాల్సిన అవసరమున్నది. సభలో తీర్మానం పెట్టినంత మాత్రాన ప్రభుత్వానికి పోయేది ఏమీ లేదు. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు పదే పదే తెలంగాణ తీర్మానం సభలో పెడితే ఓడిపోతుందని అంటున్నారు. తీర్మానం ప్రవేశపెడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి విప్ జారీ చేయండి. విప్ జారీ చేసినపుడు ఎవరైతే విప్‌కు వ్యతిరేకంగా ఓటు వేస్తారో వారి మీద చర్య తీసుకోండి. అపుడే తెలంగాణ బిల్లు సభలో పాస్ అయ్యే అవకాశముంది. తెలంగాణ పట్ల, తెలంగాణ ప్రజల పట్ల అవహేళనతో ఉండవద్దు. ఇప్పటికే తెలంగాణ కోసం వెయ్యి మంది విద్యార్థులు, యువత బలిదానం చేశారు. కార్మికులు సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు తప్ప తెలంగాణ గురించి ప్రకటించడం లేదు. పోలీసుల వలయంలో శాసనసభ సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో ఉగ్రవాదులు బాంబు పేలుళ్లు జరుపుతుంటే పోలీసులు అడ్రస్ లేరు. కానీ శాసనసభ సమావేశాలను మాత్రం పోలీసుల వలయంలో నిర్వహిస్తున్నారు. ఆ విధంగా చేయడం అవమానకరమైన చర్య. తెలంగాణ పట్ల ఈ ప్రభుత్వ వైఖరి వ్యతిరేకంగా ఉన్నందుకు నిరసిస్తూ సిపిఐ పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సిపిఐ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఇ.లక్ష్మినారాయణ (నిజామాబాద్-అర్బన్): అధ్యక్షా, 1969లో 369 మందిని పొట్టనపెట్టుకున్నది తెలంగాణ అంశం. 1971లో తెలంగాణ పేరుమీద గెలిచిన 11 మంది పార్లమెంటు సభ్యులను పొట్టన పెట్టుకున్నది తెలంగాణ అంశం. 2004లో, 2009లో ఈ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఇస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చినా తెలంగాణ రాష్ట్రం ఇవ్వకుండా ప్రజలను మోసం చేయడం వల్ల వెయ్యి మంది ప్రాణాలు పోయాయి. ప్రజలకు ఇచ్చిన తెలంగాణ హామీని నెరవేర్చమని ఊరూరా ఉద్యమాలు జరుగుతున్నాయి. సకల జనుల సమ్మె ద్వారా, రైల్ రోకో ద్వారా, జాతీయ రహదారుల దిగ్బంధం ద్వారా తెలంగాణ ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగింది. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి తీర్మానం పెట్టమని నేను తెలంగాణ ప్రజల పక్షాన కోరుతున్నాను. తెలంగాణ కోసం సభ్యులు సభలో కోరుతుంటే ఈ విధంగా సభ్యులను సస్పెండ్

••• Expunged as ordered by the Chair

చేయడం అత్యంత దారుణం, బుల్‌డోజ్ చేయడం తప్ప మరొకటి కాదు. ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా దారుణంగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా, తెలంగాణ తీర్మానాన్ని సభలో పెట్టనందుకు నిరసనగా మేం సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, తెలంగాణ సమస్య పైన ఎటూ తేల్చి చెప్పకపోవడం వల్ల రాష్ట్రంలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడిందని, ఇబ్బంది ఏర్పడిందని తమరికి కూడా తెలుసు. అందువల్ల శాసనసభ సమావేశాలు సరిగా నడిచే పరిస్థితి లేకుండా పోతున్నది. కనీసం శాసనసభలో ఒక తీర్మానం పెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించి రాష్ట్రంలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులను తొలగించడానికి మీ ద్వారా నిర్ణయం తీసుకొని స్పష్టమైన వైఖరిని తెలియజేయండి, తేల్చి చెప్పండి. మన శాసనసభ ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిద్దాం . ఏ సమస్యనూ శాసనసభలో చర్చించడానికి పరిస్థితులు అనుకూలంగా లేవు. కేంద్ర హోంశాఖ మంత్రి షిండే గారు అఖిల పక్ష సమావేశంలో నెల రోజుల్లో ఈ సమస్యలను తేల్చివేస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. కానీ కమిటీల మీద కమిటీలు వేస్తూ అనేక సంవత్సరాలు గడచిపోతున్నాయి. నివేదికల మీద నివేదికలు కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఇన్ని జరిగినప్పటికీ కూడా తెలంగాణ అంశం పైన రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ అనిశ్చిత పరిస్థితిని తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం చాలా జాప్యం చేస్తోంది, నాన్చుడు ధోరణిని అవలంబిస్తున్నది. తద్వారా రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు. రాష్ట్రంలోని ప్రజలకు, ఆస్తులకు చాలా నష్టం జరిగింది. ప్రభుత్వం, శాసనసభ సక్రమంగా నడవడానికి ఆటంకం ఉంది కాబట్టి దయచేసి తమరు ప్రభుత్వానికి సూచించి శాసనసభలో తెలంగాణ కోసం తీర్మానం సభ ముందుంచి, ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపించి తొందరగా సమస్యను తేల్చి చెప్పడం వల్ల ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఆ రకంగా ప్రభుత్వం వ్యవహరించనందుకు నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాను.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ ఎం.లింగారెడ్డిచే అంతరాయం)

MR.SPEAKER: Linga Reddy garu, again I will give you an opportunity. Please resume your seat.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ ఎం.లింగారెడ్డిచే తిరిగి అంతరాయం)

## 2013-2014 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి 2013-2014 ఆర్థిక సంవత్సరపు బడ్జెటును శాసనసభకు ఉదయం 10.26 గంటలకు సమర్పిస్తూ ప్రసంగించారు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి): 2013-2014 (అనుబంధం-1 తెలుగు, ఇంగ్లీషు)

## 2013–2014ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక సమర్పణ

వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ కన్నా లక్ష్మీనారాయణ 2013–2014 ఆర్థిక సంవత్సరపు వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను శాసనసభకు సమర్పిస్తూ ప్రసంగించారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (వ్యవసాయ శాఖా మంత్రి): 2013–2014 (అనుబంధం–2 తెలుగు, ఇంగ్లీషు)

మ.12.50

## వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికపై వివరణలు

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ)ః సార్, ఈరోజు ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టించే విధంగా యాక్షన్ ప్లాన్‌ను తీసుకుని వచ్చి ప్రత్యేకమైన బడ్జెట్ అని ప్రజలను, సభను కూడా తప్పుదోవ పట్టించే విధంగా ఈరోజు వ్యవహరించింది. రూల్ 150 ప్రకారం రిసీట్స్, ఎక్స్‌పెండిచర్ మాత్రమే బడ్జెట్. అవన్నీ లేకుండా యాక్షన్ ప్లాన్‌ను తీసుకుని వచ్చి మంత్రి గారు సవరణ అని చెబుతూనే చదివేటప్పుడు అంతా బడ్జెట్, బడ్జెట్, ప్రత్యేక బడ్జెట్ అని చెబుతూనే ఉన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కేవలం ఇది యాక్షన్ ప్లాన్ మాత్రమే కానీ బడ్జెట్ కాదనే విషయాన్ని ఈ సభ ద్వారా ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఉంది. ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వం ఈ విధంగా తప్పుదోవ పట్టించడమనేది తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈరోజు మంత్రి గారు రూ.1,60,000 కోట్లు బడ్జెట్ గురించి చదివిన దాని కంటే కూడా ఎక్కువగా వ్యవసాయ శాఖ మంత్రి గారు ఈ యాక్షన్ ప్లాన్ గురించి చదివారు. తీరా మీరు కేవలం 3.8% మాత్రమే వ్యవసాయం కొరకు కేటాయించారు. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు చెప్పి, దీంట్లో కొత్త అంశాలు ఏమీ లేకుండా రైతులకు భ్రమలు కల్పించే విధంగా యాక్షన్ ప్లాన్ తీసుకుని వచ్చారు. మంత్రి గారు నాకు విశ్వాసం ఉంది అని చెబుతున్నారు. విశ్వాసం ఉండాల్సింది రైతులకు, ప్రభుత్వానికి కాదు. ఈరోజు దాదాపుగా రూ.98,940 కోట్లు వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో ఖర్చు పెట్టాలని ప్రతిపాదన పెట్టారు. పంట రుణాలను కూడా తీసుకుని వచ్చి బడ్జెట్‌లో చూపిస్తున్నారు. రైతులను తప్పుదోవ పట్టించే విధానాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం.

శ్రీ గుండా మల్లేష్ః అధ్యక్షా, ముందుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖా మంత్రిని కనీసం వ్యవసాయ రంగానికి ప్రత్యేక బడ్జెట్ పెట్టకుండానే, బడ్జెట్ పెడుతున్నామనే మాట చెప్పినందుకు అభినందిస్తున్నాం. మేము ఇదివరకే చెప్పాం. ప్రధానంగా మనది వ్యవసాయ ప్రాధాన్యత గల రాష్ట్రం కాబట్టి మన కల్చర్ అగ్రికల్చర్, ఈ అగ్రికల్చర్‌కు సంబంధించిన దాని మీద ప్రభుత్వం ఒక ప్రత్యేక బడ్జెట్ పెట్టాలని రైల్వే తరహాలో అది ఉండాలని చాలా సందర్భాల్లో ఈ శాసన సభలో మా ప్రతిపాదనలు ఉండేవి. ఇప్పటికైనా ముందుకు వచ్చినందుకు మేము హర్షాన్ని వ్యక్తం చేస్తూనే మంత్రి గారు ఇంకా దీనిమీద ప్రిపేర్ అయినట్లు లేరు. ఇది లైలా తుఫాన్ లాగా, అకాల వర్షం లాగా వ్యవసాయ రంగానికి చెందిన దీనిని మంత్రి గారు ధనాధన్ చదివేసారు. ఇందులో చాలా ముఖ్యమైన అంశాలున్నాయి. తమరిద్వారా నా సూచన ఏమిటంటే వ్యవసాయ రంగానికి సంబంధించి శాసన సభలోనే చర్చ జరగాలి, స్టాండింగ్ కమిటీకి పోవద్దు. మంత్రి గారు సభలో పెట్టారు కాబట్టి వ్యవసాయ రంగం మీద చర్చ కూడా ఒక వారం రోజుల పాటు సభలోనే జరిగేలా చూడాలని నా సూచన. ఇంకా ఇందులో చాలా అంశాలున్నాయి. బడ్జెట్ మీద చర్చ జరిగేటప్పుడు వాటి గురించి చర్చించుకోవచ్చు. మార్కెట్ యార్డులకు సంబంధించిన సమస్యలు, గిట్టుబాటు ధరలకు సంబంధించిన సమస్యలు ఇంకా చాలా సమస్యలున్నాయి.

(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ ః మల్లేష్ గారూ, ఆ అంశాల మీద తరువాత మాట్లాడండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట)ః అధ్యక్షా, ఇది ఒక చట్ట సభ. ఈ చట్ట సభను నవ్వుల పాలు చేయకూడదు. ఎందుకంటే ఈ వ్యవసాయానికి సంబంధించి ప్రత్యేకమైన బడ్జెట్ పెడతారంటే ఈ రాష్ట్రంలో ఉన్న కోట్లాది మంది రైతులు నిజంగా సంతోషపడ్డారు, మేము కూడా సంతోషపడ్డాం. పులిని చూసి నక్క వాత

పెట్టుకున్నట్లు ఈరోజు కర్ణాటక రాష్ట్రంలో పెట్టారు కాబట్టి మేము పెడతామన్నారు. ప్రత్యేక బడ్జెట్ పెట్టడంలో తప్పులేదు, పెట్టాలి. మేము కూడా కోరాం. ఈ బడ్జెట్‌లో సుమారు 42 సార్లు బడ్జెట్, బడ్జెట్ అని మంత్రి గారు చదివారు. 42 సార్లు పుస్తకంలో ప్రింట్ చేశారు. దీన్ని బడ్జెట్ అనుకోవాలా, లేదా మేము ఏమనుకోవాలి? ఈరోజు మీ ఛైర్ నుంచి ఇది బడ్జెటా, కాదా చదివిందంతా ఏమిటి, ఈ బడ్జెట్ అనే అక్షరాలను రికార్డుల నుంచి తొలగిస్తారా, బయట రిలీజ్ చేసిన ఈ కాగితాలన్నీ విత్‌డ్రా చేసుకుంటారా అనే విషయాల మీద మీరు రూలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఒరిజినల్‌గా ఆర్థిక శాఖామాత్యులు రాంనారాయణ రెడ్డి గారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.6,128 కోట్లు అని చెప్పారు. కానీ ఇందులో రుణాలతో కలిపి రూ.98,940 కోట్లు అని చెప్పారు. ఇదంతా గందరగోళంగా ఉంది. ఎందుకంటే రైతులకు ఏ విధంగా అన్యాయం చేస్తున్నారు, ఏ రకంగా రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం ఏర్పడిందో ఈ బడ్జెట్ పెట్టడంలో ఎంత నిర్లక్ష్యం ఉందో మనకర్థమవుతున్నది కాబట్టి దీన్ని ఏ రకంగా అర్థం చేసుకోవాలో మీరు రూలింగ్ ఇవ్వాలి. ఎందుకంటే ఈరోజు కోట్ల మంది ప్రజలు టీవీల్లో వారి ప్రసంగం చూసారు. కాబట్టి ఇది ఏమిటో తెలియాల్సిన అవసరం ఉందని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు (విజయనగరం): సార్, వ్యవసాయం సంక్షోభంలో ఉంది. ఈ పుస్తకం ఇంతకు ముందే మాకు ఇచ్చారు. దీంట్లో Agriculture and allied sectors get 3.80% of the budget for the year 2013-14 అని ఉంది. ఇది రివైజ్డ్ ఎస్టిమేట్ 2012-13 తో పోల్చుకుంటే 4.01% of the budget and if you go into the budget estimates of 2012-13 it is 4.04%. సార్, క్రమ క్రమంగా బత్తా వస్తోంది. మొత్తం సెక్టార్ అంతా సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ప్రభుత్వం లేవడం లేదు. ఆ విషయం వారి లెక్కలే చెబుతున్నాయి. అధ్యక్షా, దీనికి సంబంధించి మరొక విషయం.

మిస్టర్ స్పీకర్: దాని గురించి మరలా మనం వివరంగా చర్చించుకుందాం.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు: సార్, మేము తెలుగుదేశం పార్టీ తరఫున వ్యవసాయానికి వేరే ప్రాధాన్యత రావాలని, మా నాయకులు వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎప్పుడో ప్రకటించారు. దానికి అడ్డుగా రావడానికి ప్రభుత్వం అదరాబాదరాగా నిర్ణయం తీసుకుని ప్రాధాన్యత ఏమి ఆలోచించకుండా, అనాలోచితంగా దీన్ని తీసుకు వచ్చారు. ఈ సెక్టార్‌పై ఎనర్జీ ప్రభావం కూడా ఉంటుంది. దీంట్లో మరింత గమ్మత్తుగా కనిపిస్తున్నది.

MR.SPEAKER: Raju garu, let the Minister clarify.

(అంతరాయం)

I will give you. Please listen to me if it is a question on the issue of Policy or something else...... ఒక్క నిమిషం వినండి. When you are not in the House, some of the Members have asked for certain clarifications.........

(శ్రీ డి.నరేంద్ర కుమార్‌చే అంతరాయం)

I have given the opportunity to your leader and he spoke on it. There ended the matter.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు: అధ్యక్షా, ఎనర్జీ సెక్టార్ ప్రాధాన్యతను కూడా తగ్గించారు. వారు ఇప్పుడే ఇచ్చిన అంకెలు ఇవి. రైతాంగం ఏ విధంగా బాగుపడుతుంది? Love and fresh air రైతులు బాగుపడతారా?

వ్యవసాయం పెరుగుతుందా, ఉత్పత్తి ఉంటుందా? ఏమి లేకుండా ఈ విధంగా మభ్య పెట్టడం మంచిది కాదు. This type of thing never happened.

MR.SPEAKER: I will give clarification.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః సార్, తమరు ఇచ్చిన Supplementary list of Business లో స్పష్టంగా Policy Statement of Agricultural Sector అని చెప్పారు. మంత్రి గారు బడ్జెట్ అని చదవడం జరిగింది. సార్, ఇప్పుడు శాసన సభ – రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే పద్ధతుల్లో మనం ఇక్కడ ఏది మాట్లాడినా నిజాలే మాట్లాడాలి. నిజాలే చెప్పాలి. కానీ వ్యవసాయ మంత్రి గారు "ఈరోజున నేను సమర్పిస్తున్న వ్యవసాయ ప్రణాళికా బడ్జెట్ నా దృష్టిలో మన రాష్ట్ర చరిత్రలో అత్యంత విశిష్టమైన బడ్జెట్‌లలో ఒకటి" అని చెప్పారు. కానీ ఇది అత్యంత విశిష్టమైనది కాదు అత్యంత హీనమైనది. ఎందుకంటే మేము ఆర్థిక మంత్రి గారిని రూ.1,61,348 కోట్లు కాకుండా అదనంగా వ్యవసాయ రంగానికి కేటాయిస్తున్నారా అని అడుగుతున్నాను. ఈ ఆర్థిక మంత్రి గారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కాకుండా వ్యవసాయ రంగానికి మీరు చెప్పిన పద్ధతుల్లో అదనంగా కేటాయిస్తున్నారా? అదనంగా కేటాయించకుండా మీరు వూరికే మాటలు చెప్పి ఈ బడ్జెట్‌లోనే కేటాయిస్తూ బ్యాంకు రుణాలను కూడా కలిపి రైతాంగాన్ని మోసం చేసే పద్ధతుల్లో మెడకాయ మీద తలకాయ ఉన్న వాళ్లెవరూ దీన్ని తయారు చేయరు. ఇది చాలా చెత్త. నిజంగా చెబుతున్నాను సార్, ఇది చాలా మోసం. మీరొకసారి అధ్యయనం చేయండి. నేను ఆర్థిక మంత్రి గారిని అడుగుతున్నాను, మీరు ప్రవేశ పెట్టిన బడ్జెట్ కాకుండా వ్యవసాయ శాఖకు అదనంగా కేటాయిస్తున్నామని గౌరవ ముఖ్యమంత్రి గారు గానీ, ఆర్థిక మంత్రి గారిని గానీ చెప్పమనండి. అప్పుడు రైతులందరూ సంతోషిస్తారు. కానీ అలాంటిదేమీ లేకుండా వూరికినే మీరు పద్దులు చూపించి బ్రహ్మాండమైన బడ్జెట్ ఇది రైతాంగానికి ఉపయోగపడేది అంటున్నారు. కానీ రైతాంగాన్ని మోసం చేసే పద్ధతుల్లో నిండు సభలో ఈ రకంగా రాంగ్ మెసేజ్ పోయే పద్ధతుల్లో చేయడం సరైంది కాదు.

మ.1.00

దీనిలో ఏమి లేదు ఇది ఒక చెత్త. వ్యవసాయ రంగానికి, రైతాంగానికి నిజంగా మీరు మేలు చేసే పద్ధతిలో ఉంటే, మీరు చెప్పిన ప్రకారం అదనంగా బడ్జెట్‌ని కేటాయించండి. అదనంగా బడ్జెట్ కేటాయింపులు ఒక్క పైసా కూడా లేదు. కేవలం వాటిన్నింటినీ చూపించి ఒక రాంగ్ మెసేజ్ పోయే పద్ధతిలో సమాచారాన్ని ఇస్తున్నారు. దీనిని తీవ్రంగా మేము వ్యతిరేకిస్తున్నాం. నిరసనను తెలియజేస్తూ వాక్ అవుట్ చేస్తున్నాను.

(సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి సభ నుండి వాక్ అవుట్ చేశారు)

డా. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, వ్యవసాయ రంగానికి ప్రత్యేకంగా ప్రాధాన్యతనివ్వాలి. దాని మీద సమగ్రమైన చర్చ జరగాలి. అందుకోసం విధాన ప్రకటన కావాలనే విషయంలో ఈ సభలో బేధాభిప్రాయాలు లేవు. ఇది బడ్జెట్టా.. లేక విధాన ప్రకటనా అనే విషయంలోకి నేను వెళ్లదల్చుకోలేదు. ఏదో పొరపాటు జరిగింది సవరిస్తామన్నారు. దాని మీద చర్చ అక్కరలేదు. అట్లాగే దీని మీద విశ్లేషణ కూడా అవసరం లేదు. అవకాశం ఉంటే బడ్జెట్ మీద చర్చ సందర్భంలో చర్చిదాం. కానీ, ప్రభుత్వం కావాలని చెప్పి సభను, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించింది. వారు చదివిన లెక్కల ప్రకారం గత సంవత్సరం రూ.79,924 కోట్లని చెప్పారు. దానిలో పంట రుణాలు రూ.52,972 కోట్లను ప్రతిపాదించారు. వారు చెప్పిన అన్ని పద్దుల క్రింద, ప్రణాళికా వ్యయం – ప్రణాళికేతర వ్యయం, ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్, ఫ్లడ్ కంట్రోల్ ఇతర నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్, జీతాలు మొత్తం కలిపి రూ.27,000 కోట్లని గత సంవత్సరం చూపించారు.

ఈ సంవత్సరం వ్యవసాయ ఋణాల క్రింద రూ.72,450 కోట్లని ఆర్థిక శాఖ మంత్రి గారి బడ్జెట్‌లోగానీ, వ్యవసాయ శాఖ మంత్రి గారి ప్రకటనలో గానీ ఉన్నది. అది పోను, విచిత్రంగా ముఖ్యమంత్రి గారు గత సంవత్సరం రూ.27,000 కోట్లు వ్యయం చూపిస్తున్నారు. ఈ సంవత్సరం మీ లెక్కల ప్రకారమే రూ.26,000 కోట్లు అవుతుంది. అంటే గత సంవత్సరం కంటే వ్యవసాయం దాని అనుబంధ సబ్జెక్ట్స్‌ల్లో ప్రణాళికా ప్రణాళికేతర వ్యయం కలిపి, నిజానికి ప్రణాళికేతర వ్యయం పెరుగుతూ ఉంటుంది. ఎందుకంటే జీతాలు పెరుగుతూ ఉంటాయి కాబట్టి. కలిపి వెయ్యి కోట్ల రూపాయల ఖర్చు తగ్గింది. అదే సమయంలో మంత్రి గారు రెండు అసంబద్ధమైన మాటలను చెప్పారు. ప్రభుత్వం ఖర్చు రూ.98,940.54 కోట్లని చూపించారు. దానితో ఆగలేదు. ఖర్చు నిజానికి తగ్గి రూ.27,000 కోట్లు లేక రూ.26,000 కోట్లు అయితే, 24 శాతం పెంచామని చెప్పారు. అంటే ఖచ్చితంగా ఈ సభను ఈ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించారు. ఇది చాలా దారుణమైన విషయం. ఇది ప్రివిలేజ్ ఇష్యూ. అందుకే మీకు నోటీసు ఇచ్చాను. దయచేసి ఈ సభా మర్యాదలను కాపాడండి. దయచేసి ఈ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించకుండా మీరు రక్షించమని కోరుతున్నాను.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి (వనపర్తి)ః అధ్యక్షా, ఇక్కడ మూడు అంశాలు ఉన్నాయి. ఒక్కటి రాజ్యాంగ ఉల్లంఘన జరిగింది అనే దానికి నిదర్శనం, బడ్జెట్ కోసం ఉద్దేశించిన ఈ సమావేశంలో ప్రత్యేకించి ఈ రకమైన వ్యవసాయ మంత్రి యాక్షన్ ప్లాన్ అంటే.. అన్ని శాఖలకు యాక్షన్ ప్లాన్ ఉంటుంది. వ్యవసాయ శాఖ యాక్షన్ ప్లాన్ పేరు మీద మీరు సప్లిమెంటరీ అజెండా ఇచ్చారు. 32వ పేజీలోని చివరి పేరాగ్రాఫ్ చదివితే.. ' దేశంలోనే మొట్టమొదటి సారి మన రాష్ట్ర చరిత్రలో మొదటిసారి వ్యవసాయ బడ్జెట్ ' అని కూడా చెప్పారు. It comes under either Constitutional violation or Breach of Privilege sir, ఈ రెండు కాకపోతే వీళ్లకు వ్యవసాయం మీద మనస్సు లేదు. ఇందులో ఇంత దారుణమా సార్? ఎక్కడికక్కడ బడ్జెట్.. బడ్జెట్.. అనే పెట్టారు. మీరు ఉదయం ఇచ్చిన దిన చర్యలో ఆనం రాంనారాయణ రెడ్డి గారు బడ్జెట్‌ని ప్రవేశ పెడతారని చెప్పారు. ఆయన ప్రసంగంలో కూడా మరొక సెంటెన్స్‌ని పెట్టారు. అగ్రికల్చర్ మినిస్టర్ కన్నా లక్ష్మీ నారాయణ గారు యాక్షన్ ప్లాన్‌ని ప్రవేశ పెడతారని. ఇవి అన్నీ self contradictory కాదా సార్. మీరు అక్కడ కూర్చున్నప్పుడు సభా హక్కుల ఉల్లంఘన జరగడం న్యాయమని మీరు భావిస్తున్నారా? రాజ్యాంగ ఉల్లంఘన జరిగింది. సభా హక్కుల ఉల్లంఘన జరిగింది. రైతులకు మోసం జరిగింది.

(అంతరాయం)

Sir under rule 342, ఈ రోజు సభ ముందు ఉన్న బిజినెస్ ఏమిటి? మనం చేసిందేమిటి? నార్మల్‌గా బడ్జెట్ ప్రజెంటేషన్ అయిపోయిన వెంటనే మర్నాడు హాలిడే కోసం హౌస్ అడ్జెర్న్ అవుతుంది. Fortunately or unfortunately మనం కొనసాగిస్తున్నాం. అనేక క్రొత్త సాంప్రదాయాలు వచ్చిన దాంట్లో భాగంగా వ్యవసాయదారుడు తీసుకునే హక్కును కూడా బడ్జెట్‌లో చూపించి, 40 సార్లు బడ్జెట్ అనడమే కాకుండా రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన ఈ ప్రభుత్వం మీద మీరు ఏ రకమైన రూలింగ్ ఇస్తారు? మా హక్కులకు భంగం కలిగించిన ఈ ప్రభుత్వం మీద మీరు ఏ రకమైన రూలింగ్ ఇస్తారు? రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వం మీద మీరు ఏ విధమైన చర్యలను తీసుకుంటారు?

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి ః అధ్యక్షా, ఫైనాన్స్ డిపార్ట్‌మెంటుకు సంబంధించి ఒక ప్రింటింగ్ ఎర్రర్ ఉంది. దాని గురించి తమకు ప్రత్యేకంగా లేఖ ద్వారా తెలియజేస్తున్నాను. నా బడ్జెట్ ప్రసంగంలో రెవెన్యూ మిగులు రూ.1023 కోట్లు ఉండగలదని అంచనా వేయడం జరిగిందని నేను చెప్పడం జరిగింది. కొన్ని బుక్స్‌లో అది రూ.10,023 కోట్లు అని ప్రింట్ అయ్యింది. ఆ తప్పును సవరించాల్సిందిగా కోరుతున్నాను. నా బడ్జెట్

ప్రసంగంలో రెవెన్యూ మిగులు గురించి చెప్పేటప్పుడు నేను రూ.1023 కోట్లు రెవెన్యూ మిగులు అనే చెప్పాను. అదే ఖాయం చేయాల్సిందిగా తమరికి, తమరి ద్వారా గౌరవ సభ్యులకు వివరణనిస్తున్నాను.

ఇక వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక గురించి గౌరవ సభ్యులకు కొన్ని అనుమానాలు, ఇదేదో రాజ్యాంగ విరుద్ధమని, లేక శాసనసభ రూల్స్‌కి వ్యతిరేకమని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. నేను నా బడ్జెట్ ప్రసంగంలోనే తమరి ద్వారా గౌరవ సభకు చెప్పడం జరిగింది. నూతన వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను ఈ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో నా బడ్జెట్ ప్రసంగం తర్వాత గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు దీనిని ప్రవేశ పెడతారని ముందుగా నేను చెప్పడం జరిగింది. తమరికి గానీ, శాసన పరిషత్ ఛైర్మన్ గారికి గానీ, మేము ప్రభుత్వ పరంగా కూడా మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. తమరు కూడా శాసనసభ వ్యవహారాల రూల్స్ ప్రకారం సప్లిమెంటరీ అజెండాలో పాలసీ స్టేట్‌మెంట్ ఆన్ అగ్రికల్చర్ సెక్టార్ ఫర్ 2013-14 అని, కార్యాచరణ ప్రణాళిక అనే తమరికి కూడా చెప్పడం జరిగింది. అయితే, ఇది ఏ విధంగా రూల్స్‌కి వ్యతిరేకమో నాకైతే తెలియదు. గౌరవ సభ్యులు I would like to draw your attention to Rule 153(3) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly which is as follows.

153(3) Subject to the provisions of sub-rules (1) and (2) of this Rule, the Budget shall be presented in such form as the Finance Minister may consider best fitted for its consideration by the Assembly.

మ.1.10

బడ్జెట్‌తో వ్యవసాయ అనుబంధ రంగాల శాఖలు కూడా ఇందులో అంతర్భాగం. రాష్ట్ర బడ్జెట్‌లో అవి కూడా అంతర్భాగమే, వాటిని ప్రత్యేకంగా చూడటానికి అవకాశం లేదు. అందువల్లనే నా బడ్జెట్ ప్రసంగంలో అన్ని శాఖల అనుమతులను, అంచనాలను నేను చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం ప్రత్యేకంగా రాష్ట్ర రైతాంగానికి నూతన వ్యవసాయ విధానం ఇవ్వాలి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఉండాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన, మా ముఖ్యమంత్రి గారి సూచన. వ్యవసాయానికి సంబంధించి ప్రధానంగా తొమ్మిది శాఖలుండగా అందులో పందొమ్మిది ఉప శాఖలున్నాయి. వీటన్నింటికి కూడా ఒక సమగ్ర కార్యాచరణ లేక రైతాంగం నష్టపోతున్నది. రాష్ట్ర రైతాంగం ఏ పరిస్థితుల్లో కూడా నష్టపోకూడదు, సమగ్ర కార్యాచరణను తీసుకొచ్చి రాష్ట్ర రైతాంగానికి మేలు కల్పించాలన్న ఈ ప్రభుత్వ ఉద్దేశాన్ని ఈనాటి కార్యాచరణ ప్రణాళికా విధాన ప్రకటనను వ్యవసాయ శాఖామాత్యులు తమ అనుమతితో గౌరవ సభలో ప్రవేశపెట్టడం జరిగింది. కాకపోతే దీంట్లో కొన్ని చిన్న చిన్న పొరపాట్లు కూడా ఉన్నాయి. ఆ పొరపాట్లు కూడా కొత్తగా కార్యాచరణ ప్రవేశపెట్టే మొదటి సంవత్సరంలో దానికి సంబంధించిన ప్రింటింగ్ విషయంలో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక అని ఉండవలసిన చోట వ్యవసాయ బడ్జెట్ అనే పదాలు దొర్లడం జరిగింది. దానికి గౌరవ మంత్రిగారు తన ప్రసంగానికి ముందే కార్యాచరణ ప్రణాళికకు బదులుగా బడ్జెట్ అని ప్రింటింగ్‌లో పొరపాటు జరిగింది కాబట్టి దీనిని సరిచేసుకోమని మీ ద్వారా గౌరవ సభకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎటువంటి పరిస్థితుల్లో కూడా అది రూల్స్‌కు వ్యతిరేకమో లేదంటే రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమో కాదు. ఈ సందర్భంలో నేను ఒక విషయం మనవి చేయాలి.

ఇవ్వాళ వ్యవసాయ విధానానికి సంబంధించి సమగ్రమైన విధానాన్ని చూసినప్పుడు అన్ని శాఖలకు సంబంధించిన నిధుల మొత్తాన్ని కలిపి వారు వారి యొక్క విధాన ప్రకటనలో చెప్పడం జరిగింది. ఆర్థిక మంత్రి గారు ఇచ్చిన ప్రసంగానికి, వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికలో వ్యవసాయ శాఖ మంత్రి ఇచ్చిన విధానానికి తేడా ఉందని చెప్పడం సరైంది కాదు. రాష్ట్ర రైతాంగానికి మీరు, మేం అందరం కలిపి మెరుగైన, మేలైన వ్యవస్థను

అమలులోకి తీసుకొచ్చే ప్రయత్నంలో ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో కేవలం ఒక్క అడుగు ముందుకేశాం. ఒక్క అడుగు మా ప్రభుత్వం ముందుకేసినందుకు ప్రతిపక్ష సభ్యులు ఓర్చుకోలేక పోతున్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఎక్కడో వారి కాలిబాటన జరిగే కార్యక్రమంలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ పెడతాననో లేదంటే విధాన ప్రకటన చేస్తాననో వారు ఎక్కడో ప్రకటించారని మా ప్రభుత్వం ఆదరా బాదరగా ప్రవేశపెట్టిందని చెబుతున్నారు. నిజానికి ఆ అవసరం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ రాష్ట్రం వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కాబట్టి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలి. రైతు సంక్షేమమే లక్ష్యంగా నడిపించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది మా విధానం, మా ఆలోచన, మా కార్యక్రమం కాబట్టి ఎవరో ఎక్కడో చెప్పిన మాటకు మేం తొందరపాటుతోనో, మరొక కారణంతోనో చేసే అవకాశం లేదు. ఖచ్చితంగా ఇది మా ప్రభుత్వ విధానం. ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు నాయకత్వం వహిస్తున్న ఈ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి, రైతు ప్రగతికి, ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసే కార్యక్రమంలో భాగమని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

నేను ప్రవేశపెట్టిన బడ్జెట్ కాని లేదంటే నా సహచర మంత్రి, వ్యవసాయ శాఖామాత్యులు ఇవ్వాళ సభ ముందు ఉంచిన వ్యవసాయ కార్యాచరణ విధాన ప్రకటన వంటి వాటి గురించి తర్వాత సభలో చర్చించడానికి అవకాశమున్నది. బడ్జెట్‌కు సంబంధించి చర్చించుకోవడానికి ఆరు రోజులు కేటాయించుకున్నాం. ఆ తర్వాత మళ్లీ స్థాయీ సంఘాలు సమావేశమై చర్చిస్తాయి. స్థాయీ సంఘాల సమావేశాలు పూర్తి అయిన తర్వాత కూడా మళ్లీ ఎనిమిది రోజులు సమావేశాలు జరుపుకునే యాక్షన్ ప్లాన్ ఉన్నది. మేం ప్రజలను మోసగించామని లేదంటే రాజ్యాంగ విరుద్ధమైన ప్రకటన చేశామని అనడం సరైన పద్ధతి కాదు. మా ప్రభుత్వం ఎప్పుడైనా రైతు పక్షానే ఉంటుందన్న సంగతి అందరికీ తెలిసినప్పటికీ రైతుల మనసులోంచి మమ్మల్ని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు, ఇది మంచిది కాదు. రైతు మనుగడ, రైతుకు సంబంధించిన ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వంతో, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో ఉన్నది. ఇది ఒక కొత్త ప్రక్రియ అని మేం ప్రారంభించాం, దీనికి మీరందరూ సహకరించండి, మద్దతునివ్వండి. మీరూ రైతు కుటుంబం నుంచి వచ్చిన బిడ్డలే. రైతుల సమగ్ర అభివృద్ధికి ఈ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి రైతులను గుర్తించి వారికొక మేలైన వ్యవస్థనందించిందని ఇవ్వాళ సంతోషంగా ఉన్నటువంటి సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు రైతు కుటుంబాలను నీరుగార్చడానికి, రైతుల ఆలోచనలను పక్కదారి పట్టించడానికి ప్రతిపక్షాలు పూనుకున్నాయి, ఇది సరైన పద్ధతి కాదు కాబట్టి ప్రతిపక్షాలు కూడా మాతో సహకరించి ప్రభుత్వ విధానాలను బలపర్చండని కోరుతున్నాను. మీరు, మేం అందరం కలిసి ఈ రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయ విధానం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించడానికి మనం కలిసి పని చేయడానికి సహకరించాలని తమరి ద్వారా గౌరవ సభ్యులందరినీ ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

HON'BLE SPEAKER : Let me assure this august House that I will also go through the entire records and I will give my ruling on Wednesday.

The House is adjourned to meet again at 9 a.m., on Wednesday, the 20-03-2013.

(The House then adjourned at 1.18 pm to meet again at 9 a.m., on Wednesday, the 20th March 2013)